# అభివృద్ధి చేశా.. అవకాశమివ్వండి..

- ప్రజలే నా బలం.. బలగం
- పాలకుడిని కాదు.. సేవకుడిని..
- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

రేగొండ, నవంబర్ 27 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను ఆదరించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రజలను కోరారు. సోమవారం ఆయన రేగొండ మండలం రూపిరెడ్డిపల్లె, తిరుమలగిరి, రావులపల్లె, జూబ్లీనగర్, రామన్నగూడెం, కొడవటంచ, గోరికొత్తపల్లి మండలం రాజక్కపల్లె, బాలయ్యపల్లె, విజయపల్లె, చిన్నకోడెపాక, చెన్నాపురం, దామరంచపల్లె గ్రామాల్లో ఆయన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ తనకు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అవకాశమిచ్చారని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానన్నారు. ఈ ప్రాంత ప్రజలే తన బలం, బలగమని, వారి దీవెనలే తన గెలుపునకు ధీమా అన్నారు. బీఆర్ఎస్ గెలుపు బాధ్యతలను కార్యకర్తలు భుజాన వేసుకోవాలని పిలుపునిచ్చారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసి తెలంగాణను సంపూర్ణంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పని చేస్తున్నదన్నారు. అమరుల త్యాగ ఫలితంగా ఏర్పడిన తెలంగాణను బంగారుమయం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అరవై ఏండ్లలో జరగని అభివృద్ధిని కేసీఆర్ పదేండ్లలో చేసి చూపించారన్నారు. బీఆర్ఎస్ అంటేనే ప్రజలకు భరోసా అని, కాంగ్రెస్, బీజేపీలు దగాకోరు, దళారి పార్టీలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేందుకు ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, మటిక సంతోష్, ఎన్నికల ఇన్‌చార్జి గండ్ర అభిలాశ్‌రెడ్డి, సుజిత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నడపెల్లి విజ్జన్ రావు, ఆర్బీఎస్ చైర్మన్ ఇంగె మహేందర్, జడ్పీటీసీ సాయిని విజయ, జిల్లా నాయకులు మోడెం ఉమేశ్ గౌడ్, సర్పంచ్ కట్ల రాణి, జంగిటి నరేశ్, పబ్బ శ్రీనివాస్, బిక్యా, జూపాక నీలం, గుండు బుచ్చమ్మ, ఎంపీటీసీలు ఎర్రబెల్లి రవీందర్‌రావు, శనిగరపు వెంకన్న, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, సామ్రాట్ కవిత, రవి, నాయకులు కొల్గూరి రాజేశ్వర్‌రావు, మైస భిక్షపతి, కుందురు విద్యాసాగర్‌రెడ్డి, మాదాటి కర్ణాకర్‌రెడ్డి, కట్ల మధుసూదన్‌రెడ్డి, కోలెపాక భిక్షపతి, సామల పాపిరెడ్డి, బండి కిరణ్, గుండు సదానందం, రూపిరెడ్డి చంద్రారెడ్డి, సుధాకర్, అశోక్, బాపురావు, ముద్దమల్ల సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు పేరాల ప్రశాంత్‌రావు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



వెంకట్రావుకు స్వాగతం పలుకుతున్న దంతెనం గ్రామస్తులు

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..

- స్థానికుడిని ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం

దుమ్ముగూడెం, నవంబర్ 27 : భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దంతెనం, తూరుబాక, రేగుబల్లి, సీతారాంపురం తదితర గ్రామాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దంతెనం గ్రామస్తులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలతో పాటు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటికే నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతమైనా 55 ఏళ్లలో జరగని అభివృద్ధి 10ఏళ్లలో బీఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్యనారాయణమూర్తి, కార్యదర్శి కణితి రాముడు, ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, జానీపాషా, ఉపాధ్యక్షుడు తునికి కామేశ్, దామెర్ల శ్రీనివాస్, శ్రీకాంత్, కొత్తా మల్లేశ్వర్‌రావు, మాణిక్యాలరావు, అల్లాడి వంశీ, అచ్యుతరావు, వినయ్, పుష్పరాజు, నర్సింహారావు, తడికల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధూకర్

## బీఆర్ఎస్‌లో చేరికలు

**పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధూకర్**

మహదేవపూర్, నవంబర్ 27 : బీఆర్ఎస్‌లో చేరికల పర్వం కొనసాగుతున్నది. బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అడప మల్లయ్యతో పాటు 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పుట్ట మధూకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కడార్ల రవి, తడకల రవి, శ్రీనివాస్, మహేశ్, రాజన్న తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు అడప రవిరాజా, సంఘం నాయకులు సంబరాతి పోచన్న, ఆకుతోట నారాయణ, ఇనుముల రవి, తోట సుధాకర్, మానెం లక్ష్మయ్య, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గులాబీ గూటికి ఉప సర్పంచ్, వార్డు మెంబర్ ..**

పలిమెల : మండలంలోని లెంకలగడ్డకు చెందిన కాంగ్రెస్ ఉప సర్పంచ్ పడాల నాగరాజు, వార్డు మెంబర్ నానువాల లక్ష్మీ-రాజయ్యతో పాటు మరో 10 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పుట్ట మధు పార్టీలోకి అహ్వానించారు.

## పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కేంద్ర బలగాలను వినియోగించుకోండి
- సాధారణఎన్నికల పరిశీలకుడు అభయ్ నందన్ అంభస్త

భూపాలపల్లి రూరల్, నవంబర్ 27: పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల పరిశీలకుడు అభయ్ నందన్ అంభస్త సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అభయ్ నందన్ అంభస్తా, పోలీస్, వ్యయ పరిశీలకులు అమిత్‌కుమార్, కౌశిక్‌రాయ్ పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభయ్ నందన్ అంభస్త మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ట భద్రత కల్పించాలన్నారు. ఈవీఎం యంత్రాల పంపిణీ కేంద్రం నుంచి రిసెప్షన్ కేంద్రానికి తరలించే సమయంలో ఎస్కార్ట్ కల్పించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కేంద్ర బలగాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, ఈవీఎం యంత్రాల తరలింపు రోడ్లను మూడు దశల్లో పరిశీలించాలన్నారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ 26 రూట్లలోని పోలింగ్ కేంద్రాల్లో 26 హెడ్ కానిస్టేబుల్, 84 పీఎస్‌లు, 56 హోంగార్డులు, 184 మంది సీజే హోంగార్డులు, 252 మంది కేంద్ర బలగాల సేవలు వినియోగించుకుంటున్నట్లు వెల్లడించారు. ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు అభయ్ నందన్ అంభస్త



కాటారంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి

## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలి
- జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి

కాటారం, నవంబర్ 27 : సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ బిడ్డగా పుట్ట మధును ఆదరించి గెలిపించుకుంటే మంథని నియోజక వర్గంలో అందరి జీవితాలు బాగు పడుతాయన్నారు. పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పేదలకు అండగా నిలిచారన్నారు. కుటుంబ సభ్యుడిగా అందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండే పుట్ట మధును ఆశీర్వదించాలన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలకు కొనసాగింపుగా మ్యానిఫెస్టో అమలు కావాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, నాయకులు దుర్గం తిరుపతి, చీమల వంశీ, గోగు రాజబాబు, రాజేందర్, శకుంతల, శ్రీలక్ష్మీ చౌదరి, మమత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సంక్షేమం

- సీఎం కేసీఆర్ ముస్లింలకు పెద్దపీట
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ములుగురూరల్, నవంబర్ 27 : స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ న్యాయం చేశారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు ముస్లిం, మైనార్టీలను పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్‌కు చీరెలు, దుస్తులు అందిస్తున్న విషయం గుర్తు చేశారు. మైనార్టీ లోన్లను ఏర్పాటు చేసి ముస్లింలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్రమే వాడుకున్నాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలను మనకే దక్కాలనే గొప్ప సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రజల సహకారంతో తెలంగాణను సాధించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి చేసిందేమీ లేదన్నారు. బడే నాగజ్యోతిని ముస్లింలు ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందిపర్చిన పథకాలను ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అమలు చేస్తామని వివరించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మవద్దని సూచించారు. ముస్లింలు కారు గుర్తుకు ఓటు వేసి నాగజ్యోతిని గెలిపించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు యూనిస్, నాయకులు యాకూబ్, నాజర్‌ఖాన్, ముస్లింలు హాజరయ్యారు.

ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి →





## వేలకాంతుల్లో గణపేశ్వరాలయం

గణపురం, నవంబర్ 27 : మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోటగుళ్లు సోమవారం వేల కాంతులతో జిగేల్‌మంది. పదివేల దీపాలతో అలయాన్ని అలంకరించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు వేల సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.